క॥ నకులము నీటన్ బొరలుచు
యొకకొంత పరిత్యజించి యూర్పులనిగుడన్
బ్రకటించుచు విఫలశ్రమ
నృకులంబుల మాటలాడు చిట్టని నోడివెన్ ‖౧౩‖

క॥ "కొండంత యాస యెల్లన్
బెండయ్యెన్ దుదకి దేటి వితరణ" మనినన్
మెండగు నచ్చెరువొక త్రుటిఁ
గొండంతలె యాచు జనులగుండెలు నిలిపెన్ ‖౧౪‖

గీ॥ వెంటనే జనులందున విస్మయంబుఁ
దెలుపు గుజగుజల్ పెరుగుచుఁగలకలంబు
గొలువరాజుల పరిచారకుల్ జనులను
సరిగఁ గూర్చొననియమించి సద్దణఁచిరి ‖౧౫‖

శా॥ ఆమధ్యాహ్నమునందు దివ్యమగునాహార్మ్యంపు బ్రాకేవన్
మహ
రామానోకహరాజి నీడల జనుల్ రాజుల్ సుఖాసీనులై
యేమో యీనకులంపుటంత చరితం బెట్లున్నదో చూతమం
చామాటాడెడి ముంగిసన్ గని "మహాత్మా" యంచు
సంప్రీతితోన్ ‖౧౬‖

శా॥ "నీవెవ్వండవు వింతముంగిసవు విస్సింపంగ దే యెట్లునీ
కీవాగ్వైఖరి యబ్బె మేను కనకం బెట్లాయె నర్థంబు నీ



కీవారిన్ బొరలాడనేమికతమా నీ శ్రేష్ఠమహాదానమున్
భావంబందు దృణీకరింపఁ దగునే వాంఛించి
తెల్పయ్యర్థమున్ " ‖౧౭‖

వ॥ అనినన్ ముంగిస యిట్లుపల్కె "జనులారా రాజులారా తగన్
వినిపింతున్ స్వచరిత్రమెల్ల నయినన్ మీలోన ధర్మజ్ఞుఁడౌ
జననాథాగ్రణి ధర్మజుండు కలఁడే సద్దాన మర్మంబునా
కనుభూతిన్ విశదంబుగాఁ దెలిసె నేఁడాశ్చర్యమున్
గొల్పెడిన్" ‖౧౮‖

క॥ అనిపలికిన నారాజులు
వినయముగా ధర్మసూను బిలువఁగఁదగునా
జనమును బంచినవారును
జనిధర్మపు మర్మమెఱుఁగు జంతువుఁ బొగడన్ ‖౧౯‖

క॥ ధర్మజుఁడు పొంగివేగము
హార్మి జనులనెల్లఁ దోడుకొని యరిగెన్ దాఁ
చేర్మిన్ బ్రమూర్తియున్
ధర్మపు మర్మంబెరుంగు నకులముఁ జూడన్ ‖౨౦‖

శా॥ ఆయారామమునందె స్నిగ్ధతరురమ్యచ్ఛాయయందే ప్రజల్
న్యాయాధీశులు ధర్మవేత్తలును నానారాజలోకంబు నెం



తోయేపారఁగఁ గొల్వు తీరె జననాథుండంతనా ముంగిసన్
జేయింపారఁగఁ బట్టికూర్చొనఁగఁ జేసెన్ బ్రక్కలో
గద్దియన్ ‖౨౧‖

ఉ॥ ఆనకులంబు ధర్మజు ముఖాబ్జముఁ జూచుచు ధర్మవేత్తలన్
ధీనిధులన్ ధరాపతులఁ దేకువఁ జూచుచు నెల్లవారలన్
మానుగఁ జూచుచున్ బ్రియమునన్ మృగపక్షిలతాద్ధ
రాజసం
తానముఁ జూచుచున్ బలికె ధర్మ్యవచోవిభవంబుఁ
జూపుచున్ ‖౨౨‖

౪

శా॥ "సక్తుప్రస్థుఁడనంగనొక్కద్విజుఁడా శాపాశమున్ ద్రెంచి సం
సక్తిన్ బాసి విరాగయోగి యగుచాసర్వేశుఁ జింతించుచున్
భక్తిన్ ధర్మముఁగల్గి మోదమలరన్ బ్రహ్మజ్ఞుఁడై
యొప్పెఁదా
శక్తిన్ డాగినముత్యమట్లు గరిమన్ జూపించుకోకెచ్చటన్
‖23‖

ఉ॥ పూతశిలోంఛవృత్తులనె పూటకుఁ బూటకు భుక్తి కావలెన్
జేత నుచాలమెత్తనిది; చేయఁగనోపఁడు సుంతహింసయున్



జీతము రాగహీనత సుశిక్షితమాట సహించుఁ గష్టమున్
ఏతరిదుఃఖమందడు; గణించు సమస్తము నాత్మకీడుగన్ ‖౨౪‖

చ॥ ఎదుటిజనంబు ఖేదపడుటింతయు నోర్వఁగఁ జాలఁడెంతయున్
మదిఁ గరుణించి కష్టపడి మాన్పఁగఁ జూచును వారి
ఖేదమున్
గుదురగు జ్ఞానముల్లసిలఁ గోరడు పుణ్యఫలంబు సంసృతిన్
జెదరఁగనీడు బుద్ధియను చేరడు పాదరసంబు నెప్పుడున్ ‖౨౫‖

చ॥ ధనమది లేకయున్నఁ దనదగ్గరఁ బాండితి యెంతయుండినన్
ధనమృగతృష్ణకై బ్రతుకుదబ్బఱ చేయఁగ లేదుపోవలే
దనుపమదాతలన్ యశము నందిన రాజుల జూడ దాన్తియం
దనుపముఁడై వెలుంగునతఁ డబ్ధిగభీరుఁడు ధీరుఁ
డెప్పుడున్ ‖౨౬‖

గీ॥ అతని యర్ధాంగియును వారియాత్మజుండు
నతని యర్ధాంగియును గూడ నతనిఁ బోలి
యుండిరెల్లగుణాల, నానిండుగృహము
శ్రీనివాసమ్మునాఁ దగి చెలఁగుచుండె ‖౨౭‖

గీ॥ కట్టలుఁదెగ విధివికటించి వరుసఁ
గొన్నియేఁడులు వర్షమే కురియదయ్యె

గీ॥ అతిథి సంతృప్తిఁ గన నతి హర్షమంది
రతఁడు భుజియించి, నీటినాప్యాయనముగఁ
ద్రావి లేచి వెలుపలఁ గరమ్ముఁ గడుగ
వచ్చెఁ దిగ్భ్రాంతుఁడను తన్ర్రభ నడంచె ॥

క॥ సరిగా నా వేళకు నే
నరిగితి మధ్యాహ్నమప్పు డతితృష్ణనన్
ద్వరపెట్ట, నీరమెందును
గలవయ్యెఁ గాని యతిథి కరములు గడుగన్ ॥

మ॥ ధరపై నీరొక కొంతపడఁగనియత్యంత ప్రమోదంబునన్
ద్వరగానచ్చటికేగఁ జిత్రముగ నా దాహంబె లోపించె, న
ర్థరముల్ వ్యోమమునన్ జనించెనయనోత్సాహంబుగా నొక్క
త్వరమైయుండెనులేక, శీతలమరుత్సంచారముల్ గ్లాంబో ॥

మ॥ పరమోత్సాహముతోడఁ బొంగుచుఁ గర ప్రక్షాళనక్షిప్ర
ద్వర నీరంబున సిక్తమైన ధరణీ భాగంబునన్ బొర్లితిన్
గరమాశ్చర్య కరంబుగానపుడు నాకాయంబునం దర్ధమి
ట్లరుదా స్వర్ణమయత్వముం గనెఁ బ్రభల్ వ్యాపింపఁగా
నంతటన్ ॥



నల్లని మేఘముల్ దదలనాలుగు వైపులలేచి మూలలై
యుల్లస దస్త్రృతిన్ గనుచు నాకసమెల్లను గప్పిపుచ్చినన్
జెల్లగ నెడమాయమను ప్రీతిని గూర్చెడి సౌమ్యతాగుణం
బెల్లెడ నిండఁ బండువుగ, హెచ్చుగ వీచెను శీత వాతముల్
॥౧౦౦॥

సుమనః ప్రీతికరంబై
శమనంబొనరించు దంత సంతాపములన్
అమృతమ్మని చూపించుచు
నమృత సమంబయిన యట్టియమృతముగురిసెన్ ॥౧౦౧॥

ఆకటఁజడిసి శుష్కం
బైన చరాచర జగత్తు హర్షోత్కర్ష
శ్రీనిగుడఁ గ్రొత్త తీరులఁ
గానంబడియెన్ సువర్ణ కమనీయంబై ॥౧౦౨॥

కన్నులు చల్లగానపుడు కంటినతుల్య కృపార్ద్రచిత్త నం
పన్నుల, దుష్కరార్తిహర పావకతుల్య నిరంతర క్షుదా
ఛ్ఛిన్నబిభిక్షు సత్వ వివశీకృత శల్యసమాంగులాంగ కా
పన్నుల, శోష దుస్సహావిపన్న దశార్థి సమర్పితాన్నులన్
॥౧౦౩॥

కని, వారిచరిత్రమ్మును
ఘనమతులతో బెల్లులతోడఁ గన్గొని నతులే



నొనరించితి పులకించుచుఁ
గనులన్ సంతోష బాష్ప కణములు రాలన్ ॥౧౦౪॥

క॥ ఆవర్షమెల్ల వారికిఁ
దావర్షించెన్ హితంబుఁ దనువును శుభముల్
భావ ప్రశాంతి భుక్తియు
ధీవిలసన మాదిగాఁగఁ దీరనిలక్ష్మిన్ ॥౧౦౫॥

-✼-

౫

సీ॥ అప్పటినుండి కాయంబున మిగత స
గంబునై తను రమ్యకనకమయము
గాఁ జేసికొననెంచి ఘనముగానన్న దా
నంబులుజరుగు స్థానములకెల్ల
నేగియెంతో ప్రయత్నించి పరీక్షించి
తినిగాని కాయంబు కనకమయము
గాదయ్యె నవియెల్ల ఘనవైభవంబున
నీ ధర్మజుని యావికీడుగా

గీ॥ ఇట్టిదానముల్ నాలోనయిచ్చఁ దీర్పఁ
జాలవనియెంచి యట్టులే చాలయేండ్లు
వేచియుంటిని తులలేని వితరణంబుఁ
జూచు నాశతోఁదుదకు భూసురగణములు ॥౧౦౬॥



॥ ఈనరనాథమాళి యమరేంద్రసమాన మహావిభూతి వి
ద్యానయ శాలి భూసుర సురార్చన తత్పరుఁడీసురాంశతే
జోనిధి ధర్మసూనుఁడిటఁజోద్యముగా నొనరించుచున్న యీ
దానపుపేరిమిన్ బొగడదాని వినంగనె నామనంబునన్ ॥౧౦౭॥

॥ గుట్టుగనున్న యీ యరిది కోరిక వేగమ యంకురించి తాఁ
బెట్టయి మానినన్నైత్రుటినిఁ జెల్వగునాకులఁ బూలశోభిలన్
నెట్టన తత్ఫలంబుఁ గన నేనరుదెంచితి విప్రసంఘముం
బొట్టలునిండవచ్చి కరముల్ గడుగన్ బ్రవహించునీటిలో
॥౧౦౮॥

పొరలాడితి, మరిమరియున్
బెరలాడితిఁగాని నా విచిత్రపుటాశా
తరుపుష్పఫలియింపక లే
ధరపైఁ గూలెన్ విచిత్రతర సత్యంబున్ ॥౧౦౯॥

కనుఁగొంటి నిచట నీరా
జొనరించెడి యతులవైభవోపేతంబై
చనుదానం బాకరుణా
ధనదీనుల దానమునకుఁ దగు నీడగునే" ॥౧౧౦॥

॥ అనియాతీరునఁ బల్కుటేతడపుగా నామాటలన్ విన్నయీ
జననాథాదుల సంభ్రమంబును మహాశ్చర్యంబు రెట్టింప వెం

